

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 8


## ప్రజలందరూ గర్వపడేలా పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ ప్రజలందరూ గర్వపడేలా పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్ పట్టణం నడిబొడ్డున ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ గా హౌస్ ప్రాంగణంలో గత ప్రభుత్వం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ మార్కెట్ గా ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల పైన ఒత్తిడి తెచ్చి కొంత నిర్మాణం చేసి, మధ్యలోనే నిర్మాణపు పనులను ఆపివేశారని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో విజ్ఞానాన్ని అందించే అధునాతన విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. అందుకే గత 15 నెలలు గా ఎంతో మంది అధికారులను ఒప్పించి మెప్పించి ఈ నెల 16 వ తేదిన కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నాలెడ్జ్ సెంటర్ కోసం జీఓ జారీ చేశారని ఆయన తెలిపారు. నాలెడ్జ్ సెంటర్ కోసం 17 కోట్లు కేటాయించారని, ముందుగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 17 కోట్లు రూపాయలతో ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ స్థాయి లైబ్రరీ స్థాపిస్తామని, అందులో సెమినార్ హాల్స్,

మిగతా 2లో

- రైతు వేదికలో సామాగ్రి మాయం
- ఏఈవో, ఉన్నతస్థాయి అధికారుల పర్యవేక్షణ కరువు
- అక్కరకు రాని రైతు వేదికలు

## ఉత్సవ విగ్రహాలుగా రైతువేదికలు..!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో గత ప్రభుత్వం సమున్నత లక్ష్యంతో చేపట్టిన రైతు వేదికలు చాలా చోట్ల ఉత్సవ విగ్రహాలుగా మారాయి. అధికారుల పరివేక్షణ జరగకపోవడంతో రైతు వేదికలోని కుర్చీలు టేబుళ్లు టీవీ సామాగ్రి మొత్తం మాయమైపోయి నేడు ఎందుకు పనికిరా కుండా పోయాయి. వ్యవసాయ అధికారులను కలవాలంటే మండల కేంద్రానికో, జిల్లా కేంద్రానికో వెళ్లాల్సిన పని లేకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే రైతువేదికలను నిర్మించి, అక్కడికే ప్రతీరోజు వ్యవసాయ అధికారులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతు వేదికల్లో అరకొర సౌకర్యాలు ఉండడం, నీటి వసతి, ఫర్నీచర్, విద్యుత్ కూడా లేకపోవడంతో చాలాచోట్ల వ్యవసాయ అధికారులు రైతు వేదికలకు వెళ్లడం లేదు.

రైతు వేదికల ద్వారా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకర ణ, చీడ పీడల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసార పరీక్షలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఆయిల్‌ఫామ్ సాగుతో పాటు ఇతర పంటలన్నింటి పై రైతులకు అవగాహన కల్పించాలి. ఈ వేదికలను రూ. 22లక్షల నుంచి రూ.25లక్షల వరకు వెచ్చించి నిర్మించారు. దీంతో పాటు రైతువేదికల నిర్వహణకు ప్రతినెల రూ.9వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే రైతు వేదికలకు నిర్వహణకు కొన్నాళ్లుగా మెయింటనెన్స్ నిధులు చెల్లించకపోవడంతో ఏఈవోలే ఆ భారాన్ని మోస్తున్నారని తెలుస్తుంది. రైతు వేదికలు రైతులకు ఉపయోగకరంగా ఉండకపోవడంతో పాటు ఆయా వేదికల్లో కొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నట్టు చర్చ సాగుతోంది. చాలా చోట గ్రామ శివార్లలో నిర్మించ దంతో స్థానికులు, బాటన పోయేవారు మద్యం తాగుతూ అసాంఘిక




మిగతా 2లో

## ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి

- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు
- ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరములో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ దేవ సహాయం , ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్ల, ఏపీఎం లతో, ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %ూ% రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లావ్యాప్తంగా 42,335, దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ, 2 లక్షల వరకు 80% సబ్సిడీ, 4 లక్షల వరకు 70% సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు కు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాబితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ

మిగతా 2లో

## ఏసీబీకి చిక్కిన ఖిల్లా గణపురం ఎలక్ట్రికల్ ఏఈ

### - కాంట్రాక్టర్ నుండి రూ :10 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యుత్‌శాఖలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ నుండి 10 వేల రూపాయలు లంచం తీసుకుంటుండ గా వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం ఎలక్ట్రికల్ ఏఈఏసీబీ అధికారులకు బుధవారం పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి మహబూబ్ నగర్ ఏసీబీ డి.ఎస్.పి సిహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారంగా ఖిల్లాగణపురం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ కి కరెంటు సరఫరా కొరకు ఆరు నెలల క్రితం కాంట్రాక్టర్ ఎలక్ట్రికల్ ఏఈ కొండయ్య దగ్గరికివెళ్లి అడగగా 50 వేల రూపాయలు ఇస్తే కనెక్షన్ ఇస్తాను అని ఒప్పందం కుదుర్చుకున్నారు ఒప్పందం ప్రకారం మొదటి విడత 30 వేల రూపాయలు ఇచ్చారు. కాంట్రాక్టర్ పనులు పూర్తి అయ్యాయి కరెంటు కనెక్షన్ ఇవ్వాలని ఎలక్ట్రికల్ ఏఈని అడగగా కనెక్షన్ ఇవ్వాలి అంటే 20,000 రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేశాడు. బుధవారం మరోసారి వచ్చి అన్ని డబ్బులు కూడా ఇవ్వలేము అనగా చివరగా 10వేల రూపాయలు ఇస్తే కనెక్షన్ ఇస్తామని

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

గురువారం
24 ఏప్రిల్ 2025

## నేడు భూభారతి చట్టం పై అవగాహన సదస్సు



**నర్వ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, మరియు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విచ్చేయుచున్నారని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడును, కావున ఇట్టి కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొనాలని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుర్చీల అందజేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో పూర్వ విద్యార్థులు 1989-90 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో కృతజ్ఞతాపూర్వకంగా గుర్తింపుగా 10 నీల్ కమల్ ప్లాస్టిక్ కుర్చీలు బహుకరించారు.పూర్వ విద్యార్థులైన కరణం రమేష్, గోపాల్ గౌడ్ ,సుర్మి లక్ష్మీపతి ,బుట్ట శ్రీనివాస్ వారి బృందానికి పాఠశాల ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించుకున్నారు ,కానీ ఎవరు కూడా ఈ విధంగా ఆలోచన చేయలేదని తెలిపారు.విద్యార్థులు ఈ విధంగా ముందుకు వచ్చి పాఠశాలకు బహుమతిగా కుర్చీలు అందజేయడము అందరికీ ఆదర్శనీయం అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో జిహెచ్ఎం అశోక్ ఉపాధ్యాయులు శంభు లింగం ,అమృత్ ,తిప్పన్న ,శ్రీనయ్య ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కోస్గిలో వరి కోనుగోలు కేంద్రం ప్రారంభం



**కోస్గి మేజర్ న్యూస్:** మండలంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఐ కే పి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవము చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డిలు మార్కెట్ కమిటీలో వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందుబాటులో వరి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని మార్కెట్లలోనే విక్రయించాలని అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్, నాగులపల్లి నరేందర్, తుడుం శ్రీనివాస్, టెంట్ నర్సిములు, ఎం ఎం ఎస్ అధ్యక్షులు చంద్రకళ, ఏపీఎం చంద్రశేఖర్, సీసీ లు నర్సింలు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఖిల్లా గణపురం ఎలక్ట్రికల్ ఏఈ

(మొదటిపేజీ తరువాయి)

చెప్పడంతో కాంట్రాక్టర్ పథకం ప్రకారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు మహబూబ్ నగర్ డి.ఎస్.పి సిహెచ్ బాలకృష్ణకు సమాచారం ఇవ్వడంతో వారి సిబ్బందితో కలిసి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ 10 వేల రూపాయలను ఇచ్చే విధంగా పథకం రూపొందించి అమలు చేశారు. డబ్బులు ఇచ్చి బయటకు వచ్చిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ విషయాన్నీ అధికారులకు తెలపడంతో వారు లోపలికి వెళ్లి ఖిల్లా ఘనపూర్ ఎలక్ట్రికల్ ఏఈ కొండన్నను అదుపులోకి తీసుకొని, 10 రూపాయలు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి ఏసిబి కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం - యోగ ఇన్స్ స్పెక్టర్ రేణుక



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ యోగ ఇన్స్పెక్టర్ పి రేణుక అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఒకటి నుంచి 5 అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ శాఖ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.గర్భిణీ స్త్రీలు, చిన్నారులు రక్తహీనతను జయించాలంటే తృణ ధాన్యాలు తీసుకోవాలని వారు సూచించారు.నిత్యం యోగా చేయడం వల్ల గర్భిణీ స్త్రీలు, పిల్లల్లో శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా జీవిస్తారని అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. యోగఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరు యుద్ధాన్ని కోరుకుంటే - మా ఆర్మీతో తలపడండి

### - పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కేంద్రంలో బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం లాగా బ్రతుకుతూ ఉంటే పాకిస్తాన్ కు అమ్ముడుపోయిన కుక్కలు కొంతమంది దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుట్ర పండుతున్నారన్నారు.జమ్ము కాశ్మీర్‌లో పర్యటన కోసం వచ్చిన ప్రజలను విచక్షణారహితంగా కాల్చి చంపడం చాలా బాధాకరం. మీరు చేస్తున్న ప్రతి కుట్రను ఎదురుకోవడానికి ఈరోజు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీ తాటాకు చప్పట్లకు ఎవరు భయపడరు, మీరు నిజంగా యుద్ధాన్ని కోరుకుంటే భారత ఆర్మీతో తలబడాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరవిందు, వేణు, సిద్ధూ,సాయి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి సరస్వతి విద్య మందిర్ నందు తల్లిదండ్రుల పాదపూజ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని సాయి సరస్వతి విద్యా మందిర్ నందు విద్యార్థులు తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం జరిగినది



ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్త ఆధ్యాత్మికవేత్త అయినటువంటి నారాయణపేట జిల్లా వాసి శక్తి పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ శాంతానంది పురోహితు పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రులకు తల్లి తండ్రి యొక్క ప్రాముఖ్యత సమాజం ఉపయోగపడే విద్యార్థులను తయారు చేయాలని ఉద్బోధించారు ఇందులో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు నారాయణ రెడ్డి పాల్గొని ఈనాటి సమాజంలో భక్తికి చాలా ప్రార్ధన ఇవ్వాలని భక్తితో పాటు విద్యార్థికి సత్ప్రవర్తన చాలా అవసరమని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో పురోహితులు మఠం రేవంత్ పాఠశాల కరస్పాండెంట్ ఎం నారాయణ ప్రధానాచార్యులు ఎన్ అన్నపూర్ణ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## ప్రజలందరూ గర్వపడేలా పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

రీడింగ్ రూమ్స్, డిజిటల్ హాల్స్, క్లాస్ రూంలుతో ఒక మంచి అహ్లాదకరమైన వాతావరణం కల్పించి లక్ష పుస్తకాలు ఇక్కడ ఉండేవిధంగా అధునాతన లైబ్రరీ ఏర్పాటు చేయాలనే తన సంకల్పం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కూడా విద్యకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం) అంతర్జాతీయ స్థాయి గ్రంథాలయంగా ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో కళాశాలు, పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, హాస్టల్స్ ఉన్నాయని, అందుకే విజ్ఞాన కేంద్రంగా ఈ ప్రదేశం అందరికీ ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. అలాగే మెట్టు గడ్డ ప్రాంతంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో టిడి గుట్ట వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ గా నామకరణం చేసి అక్కడ నిర్మాణం చేస్తుంటే , విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చేశారని, డైట్ కళాశాల స్థలం లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏమిటి అని విద్యార్థులు ప్రశ్నించారని ఆయన గుర్తు చేశారు. అందుకే అక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తిని ఇచ్చిన వారు జ్యోతి బాపూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ అని, ఆంగ్లేయులు పరిపాలిస్తున్న కాలంలో దేశంలో కేవలం 5% అక్షరాస్యత ఉన్న సమయంలో తన ఆస్తులను అమ్మి 28 పాఠశాలలను ఏర్పాటు చేశారని, అలాగే దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చదువు విలువ తెలిసిన వారని అందుకే వారి పేర్లను విజ్ఞాన కేంద్రానికి పెట్టడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. త్వరలో ఈ పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గుండా మనోహర్, శ్రీనివాస్ యాదవ్, మండల ఓబిసి సెల్ చైర్మన్ రాజు గౌడ్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలుగా రైతువేదికలు.!

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతు వేదికలకు మిషన్ భగీరథ పథం కింద పైపులైన్లు ఏర్పాటుచేయక పోవడంతో నీటివసతి లేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళాఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నారాయణపేట జిల్లాలోని దామరగిద్ధ మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో ఏఈఓ ఇన్చార్జిగా కొనసాగుతున్నడంతో రైతుల సమస్యల అధికమవడంతో పాటురైతు వేదిక కు వచ్చిన సామాగ్రి మాయమై పోయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతీ రోజు రైతు వేదిక వద్ద కూర్చోవాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో విధి లేని పరిస్థితుల్లో ఆ ప్రాంత వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి అధికారులు వెళ్తున్నారు. అక్కడ కూర్చోని పని చేసుకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నా రు. రైతు వేదికలు నిరుపయోగంగా ఉంటున్నట్టు గుర్తించిన ప్రభుత్వం వాటిని ప్రజావేదికలుగా వినియోగించుకోవాలని ఇటీవల నిర్ణయించింది. అయితే ప్రభుత్వం నుంచి నిధులు నెలనెలా కేటాయించి వ్యవసాయశాఖతో పాటు ఇతర శాఖలకు క్షేత్రస్థాయి సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తే రైతు వేదికల ద్వారా ప్రజలకు సేవలు చేరువయ్యే అవకాశం ఉంది. జిల్లాల్లోని చాలా మండల గ్రామల్లో రైతువేదికలు నిరుపయోగంగా ఉంటున్నాయి. ఉన్నతాధికారులు ఒత్తిడి చేసినప్పుడు మాత్రమే అప్పుడప్పుడు రైతువేదికలను తెరిచి కొంత సేపు మాత్రమే క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు కూర్చుంటున్నారని తెలుస్తోంది. రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటే వారికి రైతులు సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుంది. మండల కేంద్రాల్లో, ముఖ్యమైన పట్టణాల్లో ఉన్న రైతు వేదికల్లో మాత్రం తనిఖీలు ఉంటాయనే ఆలోచనతో కొంత వరకు వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉంటున్నా, మారుమూల గ్రామాల్లో తనిఖీలు ఉండవని క్షేత్రస్థాయి అధికారులు మొక్కుబడిగా వచ్చిపోతున్నట్లు రైతులు తెలిపారు. ప్రధానంగా వివిధ రకాల పంటలకు వచ్చే తెగుళ్లు, నూతన రకాల వంగడాలు, ఎరువులు, విత్తనాల వినియోగం, తదితర అంశాలను అడిగి తెలుసుకుందామంటే రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండటం లేదని రైతులు చె బుతున్నారు. గతంలో వానాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందు ప్రభు త్వం పల్లెబాట కార్యక్రమం నిర్వహించి రైతులకు పంటలపై అవగాహన కల్పించిం ది. ఈ ఏడాది అలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించలేదు. రైతు వేదికలను వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

## ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు.

## ఆర్థిక సాయం అందజేత : మిత్ర ఫౌండేషన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన కాసుల అరవింద్ చారి అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధిత నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను అనంతరం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మానవతా దృక్పథం తో చనిపోయిన యువకుడి ఇద్దరు పిల్లలు 10వ తరగతి పూర్తి చేసే వరకు మిత్ర ఫౌండేషన్ తరపున తన సొంత ఖర్చులతో చదివిస్తానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ఈ నిరుపేద కుటుంబానికి పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, నాయకులు తోచినంత ఆర్థిక సాయం చేసి మనో ధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, రవూప్,శ్రీకాంత్ నేత,శ్రీకాంత్ గౌడ్,రమేష్ నేత,కార్తీక్ తదితరులు ఉన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయండి



**వంగూరు మేజర్ న్యూస్ :** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ గణేష్ రావు కోరారు. మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రజితోత్సవ సభకు సంబంధించిన గోడపత్రికను మండల నాయకులు కార్యకర్తలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామము నుండి బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆంజనేయులు సంపత్ శ్రీనివాసరెడ్డి మారం శ్రీనివాసులు జీవన్ నాయక్ సత్యం ఎల్లా గౌడ్ లక్ష్మ ణ్ రాజు తవిటి నాగేష్ జైపాల్ రెడ్డి దామోదర్ లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా శిబిరం

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉద్యోగ నిర్వహణలో శిక్షణలో నేర్చుకున్న విషయాలు మరింత మెరుగ్గా పని చేసేందుకు ఉపయోగ పడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. బుధవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రం లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర



ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ఈ శిక్షణ కార్యక్రమం తీసుకోవడం వల్ల వారికి తెలియని విషయాలు తెలుసుకోవచ్చని. ముఖ్యంగా రోజు వారి ఉద్యోగంలోని సవాళ్లను అధిగమించేందుకు ఈ శిక్షణ వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ పి.కృష్ణ రిటైర్డ్ డీపీఓ, అడ్డాకల్ ఎంపిడిఓ విజయ్ కుమార్,, జడ్చర్ల మండలం ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలు శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న 35 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018, వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ హనుమంతు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలి : ఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నఖిలి విత్తనాలు,నాసిరకం ఎరువులపై అధికారులు ఉక్కు పాదం మోపాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను గుర్తించి సీజ్ చేయాలనీ, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరగకుండా చూడాలి అని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ముఖ్యమైన ఆధారం వ్యవసాయం అని అలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అని అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పి.డి యాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కర్ణాటక రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ గారు అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కానీ వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు.

# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ముందుగా గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం మహాత్మా గాంధీ శాంతి సందేశాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ గురించి గ్రామంలో ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరించారు, గత కొన్ని సంవత్సరాలుగా జరగని బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బీస బాల్ రాజు, నాని యాదవ్,బండి సుదర్శన్, జంగయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, తిరుపత్ రెడ్డి, మావిళ్ళ పల్లి వంశీ,కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, చంద్రయ్యా, భీమయ్య, వెంకయ్య, రవి, బాలస్వామి, జహంగీర్, రామస్వామి, తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవం సభ విజయవంతం చేద్దాం : గట్టు యాదవ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 27న వరంగల్ నగరంలో జరగబోవు భారసా రజతోత్సవ మహాసభకు శ్రేణులను సిద్ధం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు. మండల కేంద్రంలో పర్యటించి నా గట్టు యాదవ్ గాంధీ విగ్రహం వద్ద చేలో వరంగల్ వాల్ పోస్టర్ ప్రదర్శించి,పలు చోట్ల స్థానిక నాయకులతో కలిసి గోడలపై వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది. అనంతరం పార్టీ నేతలతో రేవల్లి మాజీ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి నివాసం వద్ద పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమపోరాటంలో నుండి పుట్టిన పార్టే బి.ఆర్.ఎస్ అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అనితికాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే భూములు ఆక్రమించుకోవాలని ధరణి పోర్టల్ తొలగించి ' భూ భారతి ' పోర్టల్ తీసుకొచ్చారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఏదుల రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల పతకల ద్వారా లక్ష 16 వేల పైచిలుకు ఎకరాల సాగు భూములకు నీరు అందించిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిదేనన్నారు. ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి ప్రజలను హరిగోసా పెడుతున్నారని, ఈ చేత కానీ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన ఆరు పథకాలు ఏవి కూడా సరిగ్గా అమలు చేయలేదు, ఋణమాఫీ కొంత మంది రైతులకు చేసి మిగతా వారిని వంచించారు, గత ప్రభుత్వం కన్నా ఎకరాకు అయిదు వేలు ఎక్కువ చేసి రైతు భరోసా డిసెంబర్ లొ ఇస్తామ్మన్నారు, కానీ దానిని రెండు వేలు పెంచి ఇప్పటికి కూడా రైతులకు అందజేయలేకపోయారు.27 నా జరిగే సభకు భారీ సంఖ్యలో వచ్చే జనాలను చూసి, అదే రిఫరాండం భావించి అబద్దాల ప్రభుత్వం నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేసి ఎన్నికల కు సిద్ధం కావాలని చెలెంజ్ చేశారు.ప్రజలు మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని,ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీదే అధికారమన్నారు. సభకు వచ్చే వారి కోసం గ్రామస్థాయిలో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్, మాజీలు ఎంపీపీ సేనాపతి, ఎంపీటీసీ శ్రీశైలం, పార్టీ నాయకులు శివరాం రెడ్డి, తిరుపతి రెడ్డి,ఖజా, కాళ్ళ కుర్మయ్య,అబ్బాస్,లింగస్వామి, పర్వతాలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు సంతోషి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కున్సి జడ్పీ హైస్కూల్లో విద్యా సంవత్సరపు చివరి రోజు సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేసుకోకుండా చదివిన పాఠాలను పునరాభ్యాసనం చేయాలని సూచించారు. మే 1 వ తేదీ నుంచి పాఠశాలలో దాదాపు పది రోజుల పాటు యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య ,గేమ్స్ అండ్ క్రాఫ్ట్, హ్యాండ్ రైటింగ్ తదితర అంశాలను విద్యార్థులు నేర్చుకోవాలన్నారు. ఈ క్యాంప్ ను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచనలు సలహాలు వారు సూచించారు. ఆనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలను పాఠశాల బృందం అందజేశారు. వేసవిలో ఎండ తీవ్రత కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రమేష్, నర్సిములు, ఖాసీం ఆలీ, నాగేష్, సౌమ్య ,నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రెండు అల్మారాలు అందజేత




**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని గౌరారంలోని ప్రభుత్వ పాఠశాలకు 2 అల్మారాలను, విద్యార్థులకు టైలు, బెల్ట్, ఐడెంటికార్డుల నోటుపుస్తకాలను గ్రామ యువకులు అనేమోని శ్రీశైలం, పెరుమల ప్రశాంత్, కమండ్ల నాగరాజు, మారేపల్లి వెంకటేష్, సయ్యద్ షరీఫ్ ఆర్థిక సాయంతో బుధవారం అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు వేణు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారని వారికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహాకారాలు అందించడం హర్షనీయమన్నారు. ఈసందర్భంగా దాతలను విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లక్ష్మి, పేరేంట్స్ కమిటి చైర్మన్ పెరుమాండ్ల ఆశమ్మ, గ్రామస్తులు సాధిక్ పాష, మైబును, పరుశరాములు. రమేష్నాయక్, పాండు నాయక్, ఆంజనేయులు, శంకరాచారి, రవినాయక్ తదితరులు ఉన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా సుదర్శన్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు ప్రభుత్వం కల్పించే అభివృద్ధి,సంక్షేమ పథకాల పర్యవేక్షణకు మండలానికి ప్రత్యేక అధికారులను నియమించింది.నవాబుపేట్ మండలానికి గతంలో శంకరాచారి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించారు,ఆయన స్థానంలో ప్రస్తుతం మండల ప్రత్యేక అధికారిగా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు సుదర్శన్ నియామకమయ్యారు .బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన సమీక్ష సమావేశంలో ఆయనకు స్వాగతం పలుకుతూ,ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఎంపీఓ భద్రూ నాయక్,ఎంఏఓ కృష్ణ కిషోర్,డిటి సువర్ణ,ఏఈ అనిల్ సాగర్,మండల స్థాయి ప్రభుత్వ అధికారులు,నవాబుపేట్ పంచాయతీ కార్యదర్శి నరేష్,మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అనుశ్రీకి ఉత్తమ విద్యార్థి పురస్కారం అందజేత




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని ప్రాథమిక పాఠశాల 2024-25 విద్యాసంవత్సరంలో అన్ని సబ్జెక్టులలో ప్రతిభకనబర్చి, తరగతి గదిలో విద్యార్థులకు నాయకత్వం వహిస్తూ,పాఠశాలలో క్రమశిక్షణతో మెలుగుతూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉంటున్న అ పాఠశాల విద్యార్థిని కుమారి పి.అనుశ్రీ కి ఉత్తమ విద్యార్థి పురస్కారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ గాయత్రి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, డి.వెంకటేష్, రమ్య, ప్రతిభ, కల్పన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు విప్లవాత్మకమైన "భూ భారతి చట్టం"ను రూపొందించిందని తెలిపారు. ఈచట్టం ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపా రు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఎంతోమందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాధాబైనామా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రక్రియ ద్వారా తమ సాధాబైనామాలను క్రమబద్ధీకరించుకోవచ్చు నని సూచించారు. అంతేకాకుండా, వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. భూ సమస్యకు సంబంధించి తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం లభించని పక్షంలో, బాధిత పక్షం ఆర్.డి.ఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి), జిల్లా కలెక్టర్, లేదా సి.సి.ఎల్.ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లకు వరుసగా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ అప్పీల్ ప్రక్రియ కూడా నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయబడుతుందని జిల్లా కలెక్టర్ వివరించినారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరింత పారదర్శకత మరియు కచ్చితత్వం కోసం ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుందని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి భూమి రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఆ భూమి యొక్క సర్వే నిర్వహించి, మ్యాప్ తయారు చేయబడుతుంది. ఈ మ్యాప్‌ను కూడా భూమి యజమానికి అందించే పాస్ పుస్తకంలో పొందుపరుస్తారు. దీనివల్ల భవిష్యత్తులో భూ సరిహద్దులు మరియు యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు తలెత్తే అవకాశం ఉండదని తెలియజేశారు. భూ భారతి చట్టం ప్రజలందరికీ మేలు చేకూర్చే ఒక గొప్ప చట్టమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్.డి. ఓ, శ్రీనివాసులు, తహశీల్దార్, ఎండి యూసుఫ్ అలీ ఎంపిడివో కృష్ణయ్య, వ్యవసాయ అధికారి దీప్తి, నాయకులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, నాయకులు మనోహర్ రెడ్డి, వహీద్ రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు ఆధ్వర్యంలో పలువురు ఇటీవల లింగాల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు గౌడ్ ను పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలో శాంతిభద్రతలు క్షీణించకుండా ప్రణాళిక బద్ధంగా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేదే లేదని, పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా పనిచేయడమే ప్రధాన ధ్యేయం అన్నారు. నేరాలు అదుపు చేసేందుకు యువత, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు పోలీసుశాఖకు హకరించాలని సూచించారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని అన్నారు.సరదాల కోసం డ్రగ్స అలవాటు చేసుకుంటే అది భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస కావద్దని సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనార్థాలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా పై గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ సామాజిక సేవలో ముందంజలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, మల్లయ్య,రాజ్ కుమార్, రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశాలు జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఈ నెల 26,27 తేదీల్లో మరికల్ మండల కేంద్రంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొల్ల దేవప్ప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంతో పాటు హిందూపూర్, టై రోడ్ , గుడెబల్లూర్ గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ సమావేశ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం పేదలు భూములు దౌర్జన్యంగా లాక్కోవాలని చూసినందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పట్టాలు ఇస్తామని హామీనిచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టికి మద్దతిచ్చారు .ఇచ్చిన మాట ప్రకారం పాపుస్తకాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మూడు నెలలు గడుస్తున్నా డబ్బులు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగ ఉపాధికి నిధులు తగ్గిస్తుందన్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఉపాధి హామీ కులీలకు రోజు కూలి రూ 600 ,సంవత్సరంలో 200రోజులు పనులు కల్పించాలి,పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీళ్లు,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26 శనివారం రోజు జరుగు ర్యాలీ ,బహిరంగ సభలో ప్రజలు,ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకిటి బాబు, డి సురేష్ ,వి రాజు ,అంజప్ప శెట్టి, శివప్ప శెట్టి, వెంకటేష్, పంతికి వెంకటేష్, ఎల్లప్ప, పల్లె నర్సప్ప ,పామకోల సాదు నర్సప్ప ,ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి: లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ యాదయ్య



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని నాచహళ్లి గ్రామాన్ని వనపర్తి లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ యాదయ్య బుధవారం సందర్శించి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మండలానికి 362 టార్గెట్‌గా ఇవ్వడం జరిగిందని దానికి సంబంధించి మండలంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీవోతో కలిపి మండల్ లెవెల్లో మూడు టీములను వేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ కమిటీలు ఇచ్చినటువంటి లబ్ధిదారుల జాబితాను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా పరిశీలన సమయంలో లబ్ధిదారులు తప్పకుండా అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది. పేద కుటుంబాలకు సంబంధించిన లబ్ధిదారులను సక్రమంగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శులు నూతన్ క్షేత్ర సహాయకుడు వెంకటస్వామి మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ బడుల్లోనే చదివించాలి



**గుండుమాల్ మేజర్ న్యూస్:** విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చదివించాలి ప్రధానోపాధ్యాయుడు ఇస్వయ్య అన్నారు.బుధవారం గుండుమాల్ మండలం భోగారం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిలలాలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి అన్నారు. తరగతుల వారిగా పిల్లల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు విషయాల వారీగా హెూంవర్క్ ప్రతి రోజు ఇచ్చేలా చేస్తామని అన్నారు. అదేవిధంగా పాఠ శాలలో వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహి స్తామని తెలిపారు. తరగతులలో అనేక అంశాల పైన బోధన తో పాటు ఆట లు పాటలు మరియు యోగ, బొమ్మలు గీయడం మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా ర్థులకు వేసవిలో మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేయడం జరు గుతుందని, కావున అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలని పాఠశాలకు పంపాలని కోరారు. ప్రైవేటు పాఠశాలకు ప్రభుత్వ పాఠశాలకు మధ్య గల వ్యత్యాసాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, భానుకుమార్, ఖాలీద్, ఆత్మలింగ తీర్థ, నవీన్, గౌరీ దేవి, సంధ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటమ్మ పాల్గొన్నారు.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

### - పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ప్రణాళిక ప్రకారం క్రీడలతో పాటు ప్రతి సబ్జెక్టులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ హాజరై మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సంగీతం, డ్యాన్స్, ఆటలు లేదా తమకు నచ్చిన ఇతర అంశాల్లో శిక్షణ పొందాలన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో శ్రీ అహెూబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది. అనంతర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది. వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూలమాలవేసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సవారన్న బాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేద్దాం

**- ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు, ఇండ్ల స్థలాల ఇచ్చే వరకు పోరాటం చేస్తాం**
**- ప్రెస్ క్లబ్ ను జర్నలిస్ట్ లకు అంకితం చేస్తాం.**
**- వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని బలోపేతం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ అన్నారు. టీఎన్జీవో భవన్ లో కార్యదర్శి గోపాల్ ఉపాధ్యక్షులు ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఫెడరేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏళ్లతరబడి కొంతమంది చెరలో ఉన్న ప్రెస్ క్లబ్ ను జర్నలిస్టులకు అంకితం చేస్తామన్నారు . ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ పథకం అమలు క్రింద ప్రభుత్వ స్థలం ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు ఎన్నికల సందర్భంగా ఎన్నో వాగ్దానాలు చేసి ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని , ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు ఇచ్చేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరఫున పోరాటం చేస్తామని, నిరంతర పోరాటాల ద్వారా ప్రభుత్వం దిగివచ్చేలా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. 10 సంవత్సరాలు పాటు ఏలుబడిలో ఉన్న బిఆర్ఎస్ జనలిస్ట్ లకు చేసిందేమి లేదని మండి పడ్డారు. గత మాజీ మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో అందరికీ సామాన్యం చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఆయన వెంట కొందరు జర్నలిస్టులు ఉండి జాబితా తయారీ విషయంలో తప్పు చేశారన్నారు. కొంత మందికి నిర్మించిన ఇండ్లు ఇచ్చి కొంతమందికి ప్లాట్లు ఇచ్చి డబల్ బెడ్ ఇండ్లు అన్నారని, కొంతమంది పేర్లు జాబితా లో లేకుండా చేశారన్నారు. జర్నలిస్ట్ ల మధ్య సంఘాల మధ్య తారతమ్య విభేదాలు సృష్టించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇందులో కొంతమందికి పాత పట్టాలు వాపసు తీసుకొని రెండు పడకల గదులు నిర్మించి ఇస్తామని వారి స్థానంలో వేరేవారికి ఇచ్చారని , ఇలా ఇవ్వడంతో జర్నలిస్టులు కొందరు కోర్టు గుమ్మాలు ఎక్కారన్నారు. కొంత మంది ఇర్నలిస్టులు బీఆర్ఎస్ మంత్రి వెంట ఉండి జర్నలిస్టుల ఇండ్ల తప్పుడు జాబితా తయారు చేశారని, నేడు అదే నాయకులు మళ్లీ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీలో ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు విగ్నతతో వ్యవహరించి ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో సముచితమైన వ్యక్తిని జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే నాయకులను గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. నేడు ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరుగుతున్నాయి అంటే అది ఫెడరేషన్ ఘనత అన్నారు. నేడు ప్రెస్ క్లబ్ నిధులు సుమారు రూ ఏడు లక్షలు ప్రక్క దారి పట్టకుండా. నియంత్రించామని గుర్తు చేశారు .అనంతరం ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణపై సమాలోచనలు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం కమిటీని వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీలో ఉండే అభ్యర్థులు తాము తామ పేర్లు ఇవ్వాలని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రతి ఒక్క సభ్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకెళ్లాలని సభ్యులను కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ముగిసాయని. ఎన్నికల వేళ చాలా మంది మనలను ప్రలోభాలకు గురి చేసే ప్రమాదం ఉందని చాకచక్యంగా వ్యవహరించి సమస్యలు ఎదుర్కోవాలని సభ్యులను కోరారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం మంగళగిరి యాదగిరిని కన్వీనర్ గా ప్రకటించి ఐదు మంది సభ్యులతో ఎన్నికల కమిటీని ప్రకటించారు . కమిటి లో సీనియరు పాత్రికేయులు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ , వరంగల్ శివకుమార్ , ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం లను నియమించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మోయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎండీ రఫీ, వర్కింగ్ ప్రెసిండెంట్ నరసింహ, కార్యదర్శి గోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాసులు, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆనంద్, సీనియర్ పాత్రికేయులు వరంగల్ శివకుమార్, చంద్రశేఖర్ గౌడ్, రమాకాంత్ రెడ్డి, ఖాజా, ప్రవీణ్, భాస్కర్, ఇలియాజ్ , లెనిన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు

**- ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతికై కొవ్వొత్తుల ర్యాలీ**





**లింగాల మేజర్ న్యూస్:** కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మరణించిన పర్యాటకులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మండల కేంద్రమైన లింగాలలో ప్రధాన రహదారి గుండా బుధవారం రాత్రి బిజెపి నాయకులు నవీన్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని, సమిష్టిగా దీన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు ఉద్ఘటించారు. ముష్కరుల దాడి అమానవీయ చర్య అని తీవ్రంగా ఖండించారు. జమ్ముకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్య అన్నారు. ఈ పాశవిక దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు దావత్ భారతదేశం అండగా ఉంటుందని అన్నారు.కశ్మీర్లో ఉగ్రవాద మూకలకు స్థానం లేదన్న సందేశాన్ని బలంగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బిజెపి నాయకులు నవీన్ , మహేశ్వరం, విష్ణుచారి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో అట్టహాసంగా ప్రగతి పత్రాల ప్రదానోత్సవం






**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లోబుధ వారం విద్యార్థు లకు ప్రగతి పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలకు ఆఖరి పనిదినం సందర్భంగా పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో 1 నుంచి 5 వ తరగతి వరకు విద్యను అభ్యసించి ఆయా తరగతుల్లో ఉత్తీర్ణత ను సాధించిన విద్యార్థులకు ప్రగతి పత్రాలను ప్రదానం చేశారు. అనంతరం హెచ్‌యం కల్పన మాట్లాడుతూ పాఠశాలలో 2024-25విద్యా సంవత్సరంలో విద్యాభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో బడి ఈడు కలిగిన ప్రతి ఒక్కరినీ బడిలో చేర్పాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టం తో చదువుకోవాలని సూచించారు. తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టే విధంగా చదువులో రాణించాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము చదువుకున్న పాఠశాలకు గుర్తుగా గోడ గడియారం ను బహూకరించారు . కాగా 5వ తరగతి విద్యార్థులకు 4 వ తరగతి విద్యార్థులు జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మి,విద్యా వాలంటర్ వెంక ట్రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రవాదులు జరిగిన దాడిపై నిరసన




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాశ్మీర్ లో ఉగ్రవాదులు జరిపిన దాడిపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం విశ్వహిందూ పరిషత్, వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, అనంతరం పాలమూరు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్‌లో ఇప్పుడిప్పుడే పర్యాటక రంగం వృద్ధి చెంది అక్కడి సామాన్యులకు, యువతకు ఉపాధి లభిస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగానే ఉగ్రవాదులు పర్యాటక రంగాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి చేశారని మండిపడ్డారు, ఇలాంటి పిరికిపంద చర్యలకు భారతదేశం ఎప్పటికీ తలవంచదని, పాకిస్తాన్ కు తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బిజెపి, బజరంగ్ దళ్, హిందూ వాహిని, హిందూ ఐక్యవేదిక, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండించండి

### సిపిఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడులను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల దుర్మార్గపు దాడిని సమస్త సమాజమంతా ఖండించాలని ఇలాంటి విద్రోహ చర్యల ను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. కేంద్ర ఇంటలిజెన్స్ వైఫల్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తుందని, ఇలాంటి దుర్మార్గులను, మౌఢ్యపు దాడులను ఎదుర్కోవటంలో కేంద్రప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కరికి ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య గుంపల్లి అశోక్, జిల్లా నాయకులు నాగపూర్ మధు, యాదయ్య సురేష్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జరిపిన ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- భాజపా పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతం నందు మంగళవారం రోజు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువును మతం కనుక్కొని మరీ చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసే ఉగ్రవాద చర్యలను భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్న కుర్రాడు అని తెలిసి కూడా తండ్రిని చంపి ఆ కుర్రాన్ని అనాధను చేయడం జరిగిందని కొత్తగా పెళ్లి చేసుకుని కాశ్మీర్ అందచందాలను తిలకించడానికి వెళ్లిన నూతన జంట లో భర్తను చంపి భార్యకు తీవ్ర క్షోభ ను మిగిల్చిన ఘటన ఇలా దాదాపు 30 మంది దాకా పర్యాటకులను మతం అడిగి మరి చంపిన తీవ్రవాదులను పట్టుకొని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. అప్పుడే చంపబడ్డ వారి కుటుంబాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మంగళవారం జమ్ము కాశ్మీర్లో ఉగ్రముఖలు జరిపిన దాడిలో భారత పర్యాటకులు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు పర్యాటకం కోసం కశ్మీర్? వెళ్లిన మామూలు ప్రజలను అత్యంత పాశవికంగా హత్యచేయడం అమానవీయం. ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. మరణించిన కుటుంబాలను కేంద్రం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

# భూ భారతి చట్టం -2025 తీసుకురావడం చారిత్రాత్మకం

**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల సందర్భంగా అప్పటి పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఎన్నికల్లో గెలిపిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రజలు తమ ఓటు వేసి గెలిపించారని, అందుకు అనుగుణంగా 14 నెలల్లో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.బుధవారం పెబ్బేరు మండలంలోని కంచిరావు పల్లి రైతువేదిక, శ్రీరంగాపూర్ మండలంలోని కామన్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదన్నారు. దాదాపు 9.5 లక్షల సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని స్పష్టం చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందనీ తెలియజేశారు. భూభారతి చట్టం ప్రకారం సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గతంలో డబ్బులు కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు. భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఒ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులను గుండెల్లో పెట్టుకొని సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో 3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి 56 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరు చేయడం జరిగింది. వనపర్తి జిల్లాలో సైతం 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ . 5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, తాలు, మట్టి ఎక్కువగా లేకుండా ఉండేందుకు కోత యంత్రాలకు ఆర్.పి.యం 19-20 పెట్టీ కోతలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెంటర్ లో లాగ్ బుక్ పెట్టి వచ్చిన ధాన్యం వివరాలు నమోదు చేసుకొని ప్రతి రోజు తేమ శాతం కొలుస్తూ నిబంధనల ప్రకారం తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేస్తారని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొరకు ఏ ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని, అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా మంజూరు అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు 425 నుండి 600 చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు అనవసరంగా అప్పుల బారిన పడిపోతారని సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. అద్దె బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ లైట్లు నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో 74 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 10 వేల కోట్ల వ్యయంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శ్రీరంగాపూర్ దేవాలయ పరిధిలో పర్యాటక అభివృద్ధి కొరకు 150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందుకు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీరంగాపూర్ డ్యామ్ కింద ఉన్న ఇళ్ల ముందు డ్యాం నీళ్ళు వస్తున్నాయని త్వరలోనే ఒక పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుందన్నారు. అంత ముఖ్యమైన భూమి, భూ చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. ఏదైనా కొత్త చట్టం తీసుకువచ్చినపుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందన్నారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందుకు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూమికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఎవరిదైనా భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమి అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మీ, శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవీందర్ , మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రదాడి హేయామైనా చర్య

**- శాంతిని కాపాడడంలో కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో పనిచేయాలి. - సిపిఎం డిమాండ్**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జమ్మూకాశ్మీర్లో పర్యాటకులపై మంగళవారం రోజు తుపాకులతో తెగబడి 28 మందికి పైగా అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు అండగా నిలబడాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రోజు ఆయన జిల్లా కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆర్టికల్ 370 రద్దు చేశామని, ఇక ఉగ్రవాదమే లేదని ఊకదంపుడు ఉపన్యాసాలతో దేశ ప్రజలను మభ్యపెడుతున్న కేంద్ర పాలకవర్గం ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఉగ్రవాదం అంతమొందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదం అంతం రాజకీయ సమస్యతొ ముడిపడి ఉన్నదన్న సంగతి గుర్తించాలన్నారు. నోట్ల రద్దు చేసాము ,నల్లధనం దేశానికి రప్పిస్తాం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా కట్టడి చేస్తాం వంటి మాటలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయి అన్న సంగతి ఉగ్రవాదుల దాడులే నిరూపిస్తున్నాయన్నారు.అమాయకులైన పర్యాటకులు టార్గెట్ చేసుకొని ఉగ్రవాదులు దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతంలోకి ఉగ్రవాదులు ఏ విధంగా జొరపడ్డారో పాలక పెద్దలు ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా జమ్మూ కాశ్మీర్లో శాంతిని నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉగ్రవాద మూలాలు చూడకుండా పైపై సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తే ఉగ్రవాద ముప్పు నాశనం కాదన్నారు. ఇట్టి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్ ,బల్ రామ్ పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికలపై సమావేశం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నికల పై బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు, ఒకే దేశం ఒకే ఎన్నిక కరపత్రం ఆవిష్కరించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం కాశ్మీర్ లో వీరమరణం పొందిన పర్యాటక హిందువులకు మౌనం పాటించి సంతాపం తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండెల రామచంద్రారెడ్డి, కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,రవి గౌడ్, సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## చలో వరంగల్ గోడపత్రిక విడుదల.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట అస్పరంట్ కొర్ర వంశీ అచ్చంపేట పట్టణంలో బుధవారం చలో వరంగల్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు అచ్చంపేట మండలం లోని ( చేదురుబావి తండా , కొర్రతండా , దుబ్బతండా , ఐనోల్ , శివారు తండా , కాన్య తండా , సింగారం పెద్ద తండా) వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నాయుకులతో కలసి ఈనెల 27-04-2025 న చలో వరంగల్ లో నిర్వహించే బి.ఆర్.ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ వేడుకల సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. బి ఆర్ ఎస్ పార్టీ అచ్చంపేట నియోజక వర్గ యూత్ అధ్యక్షులు కొర్ర వంశీ నాయక్ జడ్పీటీసీ అస్పరంట్ అచ్చంపేట.భారీ ఎత్తున అచ్చంపేట నియోజకవర్గం నుండి చలో వరంగల్ బహిరంగ సభకు తరలి వెళ్లి కేసీఆర్ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలాగే ఉపాధి హామీ కూలీలతో కూడా గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లయ్యా,మాజీ సర్పంచులు కిషన్, లాల్య, చంద్రు, హున్య,గోపాల్, రమేష్, సామ్యా,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు మరియు వార్షికోత్సవ వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామ ప్రాథమికొన్నత పాఠశాల వార్షికోత్సవ మరియు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తీర్ణత పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని ,విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో రవీందర్ రెడ్డి, సదానందం, హన్మంతు, ఉపాధ్యాయులు లచ్చిరాం, ఆనంద్, మహేష్, శారద గ్రామ పెద్దలు, ప్రజలు, బాలబాలికలు, యువకులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించే టిఆర్ఎస్ రజతోత్సవ సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఖానాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ రఘు మారెడ్డి పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వరంగల్లో నిర్వహించే బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామం నుండి అధిక సంఖ్యలో వరంగల్లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేసి మర్రి జనార్దన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బాలస్వామి ఎండి సలాం వరదాచారి నరికే ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన బోయిని శివకుమార్ కు సీఎం సహాయనిధి నుంచి రూ.50వేలు మంజూరయ్యాయి.మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా శివ కుమార్ కుటుంబ సభ్యులు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్,నాయకులు రమేష్ గౌడ్, శ్రీహరి, నరేష్, ప్రభాకర్, ఆంజనేయులు, యాదయ్య, శ్రీకాంత్, వెంకటేష్,లక్ష్మణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్' డే '



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ 'డే 'నిర్వహించడం జరిగిందని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్ చైర్మన్ నరేందర్ జి తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంస పత్రాలు అందించడం జరిగిందని పాఠశాల చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుహారా ,శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం అడిషనల్ కలెక్టర్. శివేంద్ర ప్రతాప్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన ఉత్తమ విద్యార్థులు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన.మమత బైపీసీ గ్రూప్.919.మార్కులు.మరికేల్ గురుకుల కాలేజీ. మండల టపర్ .గా నిలిచారు. మరియు. ప్రియాంక. ఎంపీసీ గ్రూప్.889.మార్కులు రావడం తో దేవరకద్ర మండల టపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా వారిని జిల్లా అడిషనల్ కలెక్టర్. శివేంద్ర ప్రతాప్. సన్మానించి. ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మరియు మండల అధికారులు అంబేద్కర్ సంఘం సభ్యులు తెలియజేశారు.

## పేట నూతన జిల్లా జడ్జికిఘనస్వాగతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కోర్టుకు నూతనంగా జిల్లా జడ్జిగా వచ్చిన బోయ శ్రీనివాస్ కు బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల నుంచి బదిలీ లో భాగం గా జిల్లా కోర్టు కు వచ్చిన జిల్లా జడ్జి బోయ శ్రీనివాస్ కు నారాయణపేట బార్ అసోసియేషన్ దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్న రెడ్డి లు మొక్క ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమం నాయ్య వాదులు పాల్గొన్నారు.

## బదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** గూరకొండ గ్రామ ములో నిన్న మంగలి అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ తేదీ 22.వ తేదీ రోజున మరణించినది విషయం తెలిసిన మాజీ సర్పంచ్ దాసరి పంతులు ఉషనప్ప మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకొని వరి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగలి అంజమ్మ చావు ఖర్చులకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు




**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని ఆరవ వార్డు చందాపూర్ గ్రామంలో యువకులకు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి స్వచ్ఛందంగా మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ... మక్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని.మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని పవన్ కళ్యాణ్ అభిమానులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చిన వారు స్వచ్ఛందంగా పార్టీలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రానున్న స్థానిక ఎన్నికలలో గట్టి పోటీ ఇవ్వబోతుందని మణికంఠ గౌడ అన్నారు. జనసేన పార్టీలో చేరిన వారు హోటల్ పద్మమ్మ, నాస్లాయి శ్రీను, కాట్రపల్లి రాము,శిరిపి రామలింగప్ప,ఆనంద్ గౌడ్, బొంబాయి ఆనంద్, ఈడిగి గోపాల్,బొంబాయి నగేష్,నాస్లాయి వెంకటప్ప, నాస్లాయి రాములు, డబ్బుల ఎల్లప్ప,వాకిటి తాయప్ప,శిరిపి కృష్ణయ్య, నాస్లాయి రాజు, శిరిపె రాము,శిరిపె పోలాడు,ఈడిగి వెంకటేష్ గౌడ్, గోవిందోళ్ళ పరశురాం, జనసేన పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలల్ రామన్ గౌడ్,దండు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు..

### పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** అందరివాడు, స్థానికుడు, తమ ఇంట్లో ఒకడిగా పిలిపించుకుంటున్న మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, సతీమణి వాకిటి లలిత 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల పేరు మీదుగా అర్చన కార్యక్రమం నిర్వహించిన పూజారులు, శ్రీహరి ఇంటి దైవం ఆంజనేయస్వామి దీవెనలు చల్లగా ఉండాలని కోరుతూ తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భారీ కేక్ కటింగ్, పల్లకీ సేవ, రథోత్సవ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.. ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## యస్ సి వర్గీకరణ చేసినందుకు ఎమ్మెల్యేకు సన్మానం చేసిన నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ 30 ఏళ్ల పోరాటం ఫలితంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం వర్ణిక రెడ్డి కి ఎస్సీ వర్గీకరణ అయిన సందర్భంలో ధన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీ దళిత ఎస్సీ మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం చేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కుందేటి వెంకటయ్య, జి నర్సింలు, అనిల్ కుమార్, వెంకట్ రాములు,శంకర్, పూజారి నర్సింలు,అడివిప్ప, తిమ్మరాజు,తిమ్మయ్య, రాములు పాల్గొన్నారు.

## బాధితుడికి నష్టపరిహారం అందజేసిన ఫారెస్ట్ అధికారులు



**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలోని చిరుత పులి దాడుల్లో చనిపోయిన గొర్రె యజమానికి 10 వేల రూపాయలు నష్టపరిహారం బుధవారం అందజేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ తెలిపారు. పాత రాయవరం గ్రామానికి చెందిన నిమ్మల మహేష్ కు 10 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయదేవ్, ఫారెస్ట్ బీట్ అధికారులు శివాజీ, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తికి పాదపూజ




**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మన పురాణంలో తల్లిని మించిన దైవం లేదని,సృష్టికి మూలం అమ్మఅని,ఈ జగత్తులో ప్రతిఒక్కరికి కన్నతల్లే మొదటి దైవం, గురువు. అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ అంటారు. తండ్రి కన్నా,గురువు కన్నా,అతిథి కన్నా జన్మనిచ్చిన కన్నతల్లే అందరికన్నా ముందు. కన్నతల్లిని, పుట్టిన ఊరును ఎప్పుడు మరవరాదు అంటారు పెద్దలు. కన్నతల్లి గొప్పతనాన్ని మరిచిపోతున్న నేటి సమాజంలో మండల పరిధిలోని కాకర్ల పహాడ్ యుపిఎస్ పాఠశాల విద్యార్థులు, 2024-2025 విద్యా సంవత్సరం చివరి రోజు అయిన బుధవారం పాఠశాలలో పిటిఎం( పేరెంట్ టీచర్ మీటింగ్)సమావేశము ఏర్పాటు చేసిన సందర్భంగా విద్యార్థులందరూ కారుకొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దశరథ్ నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ల సమక్షంలో తమ మాతృమూర్తులకు కాళ్లు కడిగి పూజా కార్యక్రమాలు నిర్వహించి,కన్నతల్లుల నుండి చిన్నారులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,ఎంఇఓ నాగ్యా నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాంచంద్రయ్య,జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మొయినొద్దీన్, లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు సంతోష్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,పిఆర్టియు టీఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, అంబదాస్, బంక ఆంజనేయులు,రాజశేఖర్,వెంకటయ్య నరసింహులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాంజనేయులు, మల్లేష్, నర్సిములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రవాదులపై కఠినంగా వ్యవహరించాలి

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోందనీ ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు.ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందామని, మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని, ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలన్నారు. సమష్టిగా మనం దీన్ని అధిగమించి. కలిసికట్టుగా ఉందామని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" తెలిపారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ చనిపోయిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. ఉగ్రవాదులను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమరచింతలో కొవ్వొత్తులతో ప్రదర్శన



**అమరచింత, మేజర్ న్యూస్:** కాశ్మీర్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను ఖండిస్తూ మృతి చెందిన వారికి బిజెపి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 7:30 గంటలకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేస్తూ సంతాపం ప్రకటించారు. పట్టణంలోని బిజెపి జండా కట్ట దగ్గర నుంచి బిజెపి శ్రేణులు కొవ్వొత్తులతో ప్రధాన రహదారి వెంబడి ప్రదర్శిస్తూ ఉగ్రవాదుల దాడికి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య మాట్లాడుతూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంత నాగ్ జిల్లా పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పర్యాటకులను కాల్చి చంపారని అట్టి దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మేర్వ రాజు, నరాల నారాయణ, హరీష్, టైలర్ నరసింహ, నరాల సిద్దు, అర్జున్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు విడుదల

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




**గద్వాల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఐడీఓసీ సమావేశం హాల్ నందు ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. యల్ -1 జాబితాలో ఉన్న 50 వేల మంది లబ్ధిదారుల నుండి నియోజక వర్గానికి 3500 చొప్పున ఏడు వేల లబ్ధిదారులను ఎంపికను పారదర్శకంగా చేయాల్సి ఉందని, ఇందుకు జిల్లా స్థాయి స్పెషల్ ఆఫీసర్లను మించడం జరిగిందని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిచేయాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న 20 మందికి లబ్ధిదారులకు ఇటీవలే మొదటి విడతగా లక్ష రూపాయలు చొప్పున నిధులు విడుదల చేశామని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 200 దరఖాస్తులకు ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితా ప్రత్యేక అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 30 లోపు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి,అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేయాలని ఆదేశించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం పనులను చేపట్టాలన్నారు. ప్రత్యేక పర్యవేక్షణ కొరకు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు అదనపు కలెక్టర్లను నియమించడం జరిగిందని తెలిపారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు గ్రామ కార్యదర్శి యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు మే మాసాంతం వరకు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. గడువు ఈనెల 30వ తేదీన ముగుస్తుందని, గడువు పెంచే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఇప్పటికే 25 శాతం రేబెట్ కింద డబ్బులు కట్టిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించింది

### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ తెలిపారు. కే.టీ దొడ్డి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఎంతోమందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూ భారతి చట్టం మొదట రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్‌గా అమలవుతుందని,తరువాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో నిర్వహించి,అవసరమైతే మార్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,కేటీ దొడ్డి తాసిల్దార్ హరి కృష్ణ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్షం - 2025



**మక్తల్,మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలం పోషణ పక్షం - 2025 ప్రాజెక్ట్ స్థాయిలో గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గర్భవతులకు ఆహ్వానం పలికారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్రీ స్కూల్ ఎగ్జిబిషన్, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఎక్కువ ఆకుకూరలు, కూరగాయలు, బాలామృతంతో చేసిన వంటకాలు, ముడి ధాన్యాలతో తయారుచేసిన వివిధ రకాల రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. పట్టణంలోని పది అంగన్వాడీ సెంటర్ల పరిధిలో పోషణ పక్షం సందర్భంగా 30 మంది అంగన్వాడీ టీచర్లకు శ్రీమంతాలు నిర్వహించగా, 8 మంది చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని మట్ట, డి.డబ్ల్యు ఓ జయ, ఏసీడీపీఓ డాక్టర్ గిరిజా దేవి, మక్తల్ మండల సూపర్వైజర్ మల్లేశ్వరి అరుణ, అమ్మ అక్క మరికల్ మండల సూపర్వైజర్ మహేశ్వరి, మరికల్ మండల అంగన్వాడీ టీచర్స్ యూనియన్ అధ్యక్షురాలు మంగనూరు కృష్ణ, మక్తల్ మండలంలోని పలువురు అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గర్భిణులు, శిశువుల ఆరోగ్య ప్రాముఖ్యతను చాటిచెప్పింది. పోషకాహారం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ఆరోగ్యకరమైన సమాజానికి బాటలు వేసింది.

## ఉగ్ర ముక్కలను అంతమొందించాలి




**కోస్గి మేజర్ న్యూస్:** పాకిస్థాన్ ప్రేరిపిత ఉగ్రవాదులను అంతమొందించాలని నినాదాలు చేస్తూ హిందుసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. బుధవారం పట్టణంలోని రామాలయం చౌరస్తా నుండి శివాజీ చౌరస్తా వరకు కోవొత్తులతో సాంఘి బావ ర్యాలీ నిర్వహించారు. అందమైన కాశ్మీరంలో ఉగ్ర వాదులు అమాయక హిందువులను మతం పేరు అడిగి మరీ చంపడం దారు ణమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న కాశ్మీరులో మళ్ళీ ఉగ్రవా దులు దాడులు చేయడం పట్ల హిదువులు జాగృతం కావాలని పిలుపునిచ్చారు. కేవలం హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం పట్ల హిందు సమాజం ఒకతాటిపైకి రావాలని అన్నారు.భరత్ గౌడ్, ప్రశాంత్, బద్రీనాథ్ శ్రీకాంత్ గౌడ్,బీడిల శ్రీకాంత్,చంద్రవంచ అంజయ్య, డాకు బాలరాజు, కమారం వెంకటేష్,గంగిరెడ్డి,మల్లికార్జున్ పాల్గొన్నారు.

## పాడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి గుత్తా అమిత్ రెడ్డి

### - బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ కంటి చికిత్స శిబిరం పరిశీలన




**వంగూరు మేజర్ న్యూస్ :** పాడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. ఆయన మండలంలోని కొం డారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పాడి రైతుల సమీక్ష సమా వేశంలో రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ కెవిఎన్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని పాడి రైతుల సమస్యలతో పాటు వారి సలహాలు సూచనలను తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఉచితంగా మానవీయంతో కంటి పొరచికిత్స శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎనుముల రాజశేఖర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి శంకర నేత్రాలయ నిర్వాహకులు రాజు అనిల్ రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని మురహరి దొడ్డి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఆధ్వర్యంలో బుధవారం పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. వార్షిక పరీక్షలు ముగింపు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయ బృందం అందజేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు ఇంటిదగ్గర మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా టీవీలకు దూరంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పార్వతమ్మ, ఉపాధ్యాయులు ఆకాంక్ష, ఎం.ఆర్ అజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజన వాడ కాలనీకి చెందిన యాప చెట్టు సదానందం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ స్పందించి మానవతా దృక్పథంతో 5000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో యాప చెట్టు ఓంకారం రాజశేఖర్ యాప చెట్టు సామేలు దేవన్న రాజన్న స్వామి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

### - బిజెపి గుణపాఠం తెలిపేందుకు నడుం బిగించాలి - కాంగ్రెస్ సినియర్ నాయకులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు, బుధవారం రోజు ఉదయం 9 గంటలకు నారాయణపేట పట్టణంలోని అవధూత్ మఠం నందు ఒకటో వార్డు యువకులు, మహిళలు, కార్యకర్తలు విస్తృత సమావేశమై జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, మనోహర్ గౌడ్ వకీల్ సంతోష్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు, నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తూ, ఈరోజు మన దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి ఎండగడుతూ గత పదేళ్ల కు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి , ఆఖరుకు భారతదేశానికి స్వతంత్రం పోరాటంలో అహింస, శాంతి సిద్ధాంతాలతో స్వతంత్రం తెచ్చిన మహనీయులలో మొట్టమొదటి వ్యక్తి అయిన, బాపూజీ (మహాత్మా గాంధీ) ని మరియు రాజ్యాంగం రచించిన జై భీమ్ (అంబేద్కర్ ను) కూడా అసత్య ప్రచారాలతో, నీచంగా, అవమానపరిచేలా, మాట్లాడుతున్న బిజెపి, స్వతంత్ర పోరాటంలో మీసమెత్తు పోరాడని కనీసం మాట్లాడని బిజెపి పార్టీకి, తగిన గుణపాఠం తెలిపేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరుతూ స్ఫూర్తినందించిన బాపూజీ, అంబేద్కర్ జీవిత చరిత్రను పోరాట పటిత్వాన్ని, ఆదర్శాన్ని తెలుపుతూ చైతన్యం చేయడం జరుగుతుందని తెలిపారు. బాపూజీ, అంబేద్కర్, చిత్రపటాలను భారత రాజ్యాంగ పుస్తకాన్ని చేత పట్టి, ఒకటో వార్డు పురవీధు గుండా గడపగడప తిరుగుతూ ఆ మహనీయుల జీవిత చరిత్రను ఇప్పటి స్థితిగతులను బేరేజు చేస్తూ తయారుచేసిన కరపత్రాలను చేత పట్టి ,ర్యాలీ నిర్వహించడం జరిగింది. సుభాష్ రోడ్ లోని స్వతంత్ర పోరాట వీరుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల తో నివాళులర్పించి ఆ మహనీయుడి విగ్రహం ముందు జై బాపూజీ.. జై భీమ్.. జై సంవిధాన్ ప్రతిజ్ఞ పూనారు అలాగే నగర శాఖ అధ్యక్షుడు సలీం ఆధ్వర్యంలో ఒకటో వార్డు కాంగ్రెస్ కమిటీను ఎన్నుకోవడం జరిగింది. ఒకటో వార్డు అధ్యక్షునిగా మసీ పవన్, వైస్ ప్రెసిడెంట్ గా దేవనూర్ కృష్ణ, మహమ్మద్ మాజీద్, ప్రధాన కార్యదర్శిగా జాజాపూర్ రవి (చింటూ), కార్యదర్శిగా అనసరం బాల్రెడ్డి, బోగం శీను పబ్లిసిటీ ఇన్చార్జ్ గా గజ్జలి బాలరాజ్, క్రియాశీల సభ్యులుగా బండి గోపాల్ రెడ్డి, వకీల్ సంతోష్, గజ్జలి బాలప్ప, సరాఫ్ నాగరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ సేవా సమితి సేవలను అభినందించిన ఎమ్మెల్యే యెన్నం







**పాలమూరు మేజర్ న్యూస్:** రామకృష్ణ సేవా సమితి సేవలు అభినందనీయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రామకృష్ణ సేవాసమితి మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచితంగా పాలిటిక్నిన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఇస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించి మాట్లాడారు. తన వంతుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తయారు చేసిన భోజనాన్ని మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ మంచి ర్యాంకులు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఐఇఓ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, రామకృష్ణ మఠం పర్యవేక్షకులు రాజ్ మల్లేష్, వందేమాతరం ఫౌండేషన్ సంస్థ బాధ్యులు రవీంద్రా పాల్గొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం నాయినోనిపల్లి గ్రామంలో శివ సుబ్రహ్మణ్యేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం లో నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టంకర కృష్ణయ్య, నాయకులు మండల బిసి సెల్ చైర్మన్ పాశం సత్యయ్య, కేశవులు , అక్కపల్లి నర్సింహులు, మోహన్, పార్పల్లి మోహన్, పోగుల కృష్ణయ్య,కర్రె తిరుపతయ్య, పాల్గొన్నారు.

# హిందువుల జోలికి వస్తే సహించేది లేదు

## - పేట జిల్లా కేంద్రంలో ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హిందువుల జోలికి వస్తే సహించేది లేదనీ పలువురు హిందూ ధర్మ పరిరక్షణ వేత్తలు హెచ్చరించారు. జమ్ము కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో యాత్రికులపై మతం పేరు అడిగి మరీ కాల్చి చంపిన ఉగ్రదాడికి ఇండియన్ ఆర్మీ దెబ్బకు దెబ్బ తీర్చుకునే సమయం తప్పక వస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదుల మారణ హోమాన్ని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయక హిందువుల ఆత్మ శాంతించాలని బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు నిరసన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల్లాగా బ్రతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హోమం సృష్టించడం సిగ్గుచేటన్నారు. సర్జికల్ స్ట్రైక్ 3 ద్వారా ఉగ్రవాదుల భరతం పట్టే పని ఇప్పటికే ప్రారంభమైందని గుర్తు చేశారు. భారత పౌరులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమాయక యాత్రికులను పొట్టన పెట్టుకున్న ఉగ్ర సంస్థలను మట్టు బెట్టడం ఖాయం అన్నారు. హిందూ దేశంలో ఉంటూ హిందూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి భరతం పెడతామన్నారు. లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలను ఇండియన్ ఆర్మీ మట్టు బెడుతుందని హెచ్చరించారు. కేవలం హిందూ మతం పేరుతో మారణ హోమం సృష్టించడం ఉగ్రవాదులకు తగదన్నారు. విహెచ్ పీ, బిజెపి, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ సభ్యులతో పాటు హిందూ వేత్తలు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామ స్టేజి దగ్గర జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలన్న గారి మోహన్ రెడ్డి స్వచ్ఛందంగా నిర్వహించిన అంబలి, చలివేంద్రం బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబలి కేంద్రం ఏర్పాటు చేయడంతో బాటసారిలకు వాహనదారులకు, పొలం పనులకు వెళ్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకలి, దాహారితో తీర్చేందుకు స్వచ్ఛందంగా సేవలు చేయడానికి ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. ఇలాంటి సేవలు చేయడంతో ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా అంబలి కేంద్రం నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, హరీష్, నారాయణరెడ్డి, బూనేడు వెంకట్ రెడ్డి బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా సెలవులు ప్రకటించాలి

### - నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ధర్నా కు నేడు జిల్లాలో ఉన్న అంగన్వాడి టీచర్లు, మినీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామారెడ్డి జిల్లా కార్యదర్శి బలరాం తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు శశికళ, జిల్లా కార్యదర్శి మంజుల పిలుపునిచ్చారు. మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని, వడదెబ్బ వల్ల పసిపిల్లలు అస్వస్థకు గురై అవకాశం ఉందని అన్నారు. విద్యా శాఖలో పాఠశాలలకు వేసవి సెలవులను అమలు చేస్తున్నారని మరి అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నేడు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.

## హన్సికను అభినందించిన ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన హోంగార్డు సత్యం గౌడ్ పుష్పలత కుమార్తె చి. తోకల హన్సిక కూచిపూడి నృత్యం లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది. బుధవారం నాడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని, హన్సిక తన తల్లి తో కలిసి క్యాంపు కార్యాలయంలో కలిసి, గిన్నిస్ బుక్ రికార్డు ను మరియు మెడల్ ను ఎమ్మెల్యే కి చూయించారు. ఈ సందర్భంగా కూచిపూడి లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు చిన్నారి హన్సికను శాలువా కప్పి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. చదువులో సైతం మంచిగా రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఆయన ఆకాంక్షించారు.

## నేడే సీఎం సోదరుడు పర్యటన



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మరియు కాడ అధికారి వెంకట్ రెడ్డి అలాగే నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నట్టు మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

### - ఆర్పీల కోసం ఉపాధ్యాయుల నుండి దరఖాస్తుల ఆహ్వానం - డిఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్స న్స్(ఆర్పీ)గా పనిచేయుటకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక కమిటీ రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తుందని జిల్లాలోని 20 మండలాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో మండల, జిల్లాస్థాయిలో రిసోర్స్పర్సన్లుగా పని చేసేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల శిక్షణకు అవసరమైన ఆర్పీలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలుగురు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నలుగురు, 36 మంది తెలుగు మీడియం ఉన్నత స్థాయి(జిల్లా)కి,10 మంది ఉన్నత స్థాయి ఉర్దూ మీడియం,ప్రాథమిక స్థాయి(మండలం)కి 160 మంది,ప్రాథమిక (జిల్లా) 10 మంది, నలుగురు ఉర్దూ మీడియం కు మొత్తం 228 మంది ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు రిస్పర్స్ పర్సన్లుగా అవసరం కానున్నారని తెలిపారు. ఈ వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పారు. రిసోర్స్ పర్సన్ల ఎంపిక తర్వాత మే నెలలో ఆ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని డీఈవో తెలిపారు. ఈ నెల 30 వరకు మండల,జిల్లా పరిధిలో రిసోర్స్ పర్సన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎస్సీఈఆర్టీకి జాబితా పంపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

## భూభారతి ద్వారా సాదా బైనామా సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి





**ధన్వాడ మేజర్ న్యూస్ :** భూ భారతి ద్వారా సాదా బైనామా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. ఈ కొత్త పోర్టల్ తో రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతా యని వారు పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ధన్వాడ, తహాసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ధరణిలో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కొత్త పోర్టల్ లో వాటికి పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి సమస్యల దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు. భూ భారతిలో తహసిల్దార్ వద్దనే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం అవుతాయని, ఎవరు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ప్రస్తుతం అందరికి ఆధార్ కార్డులు ఉన్నట్టే ఇకపై ప్రతీ రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును కూడా అధికారులు ఇస్తారని ఆమె తెలిపారు. జూన్ 2 తర్వాత అధికారులే మీ మీ గ్రామాలకు వచ్చి ఇలాంటి సదస్సులు పెట్టి సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని ఆమె చెప్పారు. కొత్త చట్టం గురించి రైతులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆమె కోరారు. ఆయా సదస్సులలో ధన్వాడ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, ధన్వాడ, తహాసిల్దార్ సింధుజ, ఎంపీడీవోలు సుదర్శన్, జయ లక్ష్మీ, రెవెన్యూ అధికారులు,కలప్పా,గోనెలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు ఐఐటి, నీట్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రామ్ లాల్ హాజరయ్యారు. మ్యాక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల గురించి, కాంపిటేటివ్ పరీక్షల గురించి, ఆన్లైన్ పరీక్షలలో స్పెక్ట్రోపి కంపెనీకి చెందిన కృష్ణ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్, పాఠశాల యజమాన్యం తిరుపతిరెడ్డి, సత్తర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడికి ఖండన

### - పహల్గాం ఉగ్రవాదులకు భారీ మూల్యం
### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**అమరచింత, మేజర్ న్యూస్:** కశ్మీర్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన కాల్పులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఖండించారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని చంద్ర నాయక్ తండాలో బాబు నాయక్ కూతురు వివాహం నకు హాజరై విలేకరులతో లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడారు. కాశ్మీర్ రాష్ట్రంలోని అనంత నాగు జిల్లా పహల్గాం లో పర్యాటకులపై కాల్పులు జరుపుతూ ఉగ్రవాదులు నరమేధం సృష్టించి పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పహల్గాం లో కాల్పులు జరిపిన ఉగ్రవాదులకు తగిన మూల్యం చెల్లించక తప్పదని లక్ష్మీకాంతరెడ్డి హెచ్చరించారు. భారతదేశ ప్రజలందరూ ఉగ్రవాదుల యొక్క దాడిని ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, మంగ అంజి, టైలర్ నరసింహ పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757